ప్రజాపాలనను వినియోగించుకోవాలి

- ఆర్డీవో రత్నకల్యాణి
- ఆరు గ్యారంటీల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ

మామడ : లింగాపూర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో రత్నకల్యాణి

మామడ, డిసెంబర్ 28 : ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రత్నకల్యాణి పేర్కొన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సర్పంచ్ అంబిబాయి, ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, మండల ప్రత్యేకాధికారి శ్రీకళ, ఎంపీవో గోవర్ధన్, వైద్యాధికారి శ్రీకాంత్, ఏపీవో శివాజీ, ఏపీఎం అరుణ, కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, డిసెంబర్ 28 : భైంసాలోని ఫిల్టర్ బెడ్‌లో 1, 2 వార్డులకు, పాత మున్సిపల్ కార్యాలయంలో 14, 15వ వార్డులకు గురువారం ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన అభయస్తం 5గ్యారంటీల దరఖాస్తులపై ముందుగా కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ నాగేశ్వర్‌రావు ప్రజలకు అవగాహన కల్పించారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, డిసెంబర్ 28 : మండలంలోని తిమ్మాపూర్ మాంజ్రీ, పెండ్‌పల్లి, సిరాల, గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరుగ్యారంటీల పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. డీఎల్పీవో శివ కృష్ణ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, ఎంపీవో మోజం హుస్సేన్, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ టౌన్, డిసెంబర్28 : ఖానాపూర్‌లోని మొదటి, రెండో వార్డుల్లో కౌంటర్ల వద్ద ఐదు గ్యారంటీల అమలు కోసం లబ్ధిదారులు దరఖాస్తులను అందించారు. జనవరి 6 వరకు 12 వార్డుల్లో దరఖాస్తులను స్వీకరిస్తామని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కౌన్సిలర్లు కావాలి సంతోష్, కారింగుల సంకీర్తన, వార్డు అధికారులు పాల్గొన్నారు.

ముధోల్‌లో.

ముధోల్, డిసెంబర్ 28 : విఠోలితండా, రాంటెక్, మచ్చల్ గ్రామాల్లో ప్రజాపాలనను తహసీల్దార్ అతిఖొద్దీన్, ఎంపీడీవో సురేశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు రసీదులు అందజేశారు. ప్రత్యేకాధికారి సుదర్శన్‌రాథోడ్, ఆర్డీవో కోమల్‌రెడ్డి పరిశీలించారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, డిసెంబర్ 28 : మండలంలోని దుప్యాతాండ, పొట్యా, వైకుంఠపూర్, ప్యారమూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ఇన్‌చార్జి ఎంపీపీ పతాని రాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు ఒకే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి అర్జీలను అధికారులు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి గంగాధరయ్య, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో సరోజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయగౌరి, ఏపీఎం మాధురి, హెల్త్‌సూపర్ వైజర్ కృష్ణమోహన్‌గౌడ్, ఏపీవో లక్ష్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం, డిసెంబర్ 28 : ప్రజాపాలనను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. లోకేశ్వరంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు 5గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీపీ మామిడి నారాయణ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఎంపీటీసీ అనిల్, భోజన్న, పీఏసీఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, అధికారులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, డిసెంబర్ 28 : మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్, సారంగాపూర్, బాబానాయక్ తండా, కల్లెడ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన దరఖాస్తులను అధికారులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వరి స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, మేకల రాజారెడ్డి, మీసాల రంభదేవి, వెంబడి లావణ్య, నాయకులు ఉన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, డిసెంబర్ 28 : అర్హులకు ఆరు గ్యారెంటీలు అధికారులు వర్తించేలా చూడాలని ఎంపీపీ తూము లక్ష్మి, జడ్పీటీసీ అల్కా తాయి చౌహాన్ సూచించారు. గురువారం అంతర్ని, రాంనాయక్ తండాల్లో వారు వేర్వేరుగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. కుష్టి, పాంగ్ర, సొన, డోడర్న గ్రామాలలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రత్యేకాధికారి హన్మాండ్లు, తహసీల్దార్ సోము, ఎంపీడీవో లింబాద్రి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సునీత, పోశెట్టి, గంగాబాయి, శంకర్ రాథోడ్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, ఎంఈవో చంద్రకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, డిసెంబర్ 28 : మండలంలోని కాల్వ, కాల్వతండా, సాంగ్వీ గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు కలిసి ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఆర్ఐ సంతోష్, డాక్టర్ శ్యామ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం సులోచనారెడ్డి, సర్పంచ్‌లు అడెపు తిరుమల శ్రీనివాస్, అచ్యుత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 28 : మండలంలోని అర్లి,నందన్,అంజనీతండా,రాంపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ అంజనీతండాలో 45, అర్లి 109, నందన్ 40, రాంపూర్ 152 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ కొండ్ర రేఖ, స్పెషల్ ఆఫీసర్ అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వనజ, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, నాయకులు కొండ్ర రమేశ్, సర్పంచ్ గోవింద్ రెడ్డి, ఆర్ఐ వేణు, ఏవో సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శులు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, డిసెంబర్ 28 : మండలంలోని బామ్ని, బామ్నితండా, బొండ్రట్, భోసి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జడ్పీ వైస్‌పర్సన్ సాగర బాయి రాజన్న, ప్రత్యేక అధికారి అషాఫక్ హైమద్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ లింగామూర్తి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెంబిలో..

పెంబి, డిసెంబర్ 28: వేణునగర్, యాపల్‌గూడ, వెంకంపోచండ్, కర్ణంలోద్ది గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వేణునగర్‌లో 63, వెంకంపోచంపాడ్‌లో 110 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపీవో రత్నాకర్ రావు, ఎస్ఐ రజినీకాంత్, సర్పంచ్ ఆత్రం రాధ, ఏఈవో గంగాజల, కార్యదర్శులు రజిత, రాంబాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్ 28 : మండలంలోని అంబకంటి తండా, అంబుగావ్, విఠాపూర్, వెంకూర్‌లలో ప్రజాపాలన కార్యక్రమం కింద ప్రజల నుండి అధికారులు దరకాస్తులను స్వీకరించారు. పలు గ్రామాల్లో ఎంపీపీ ఆప్కగజ్జారాం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి దరఖాస్తుల ప్రక్రియలను చేపట్టారు. సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, డిసెంబర్ 28 : మండల ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని గురువారం పొట్టపెల్లి (కే) గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ప్రారంభించారు. పొట్టపెల్లి(కే)లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ హాజరై దరఖాస్తుదారులతో మాట్లాడారు. తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరొద్దీన్ పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 28 : మండలంలోని ఆకొండపేట, మున్యాల తండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు ప్రారంభించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా జాన్సన్ నాయక్, సర్పంచ్‌లు సురేశ్ నాయక్, పోశ లింగం, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీవో అనిల్ కుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీవో రవి ప్రసాద్, హెచ్ఈవో వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 28 : సత్తనపల్లి, తర్లపాడు, సూర్జాపూర్, మస్కాపూర్ గ్రామాల్లో ప్రజా పాలన కింద అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో బాలె మల్లేశ్, తహసీల్దార్ పరిమళ్ భౌమిక్, ప్రత్యేకాధికారి మల్లి ఖార్జున్, ఎంపీవో చంద్రశేఖర్ పరిశీలించారు. జడ్పీటీసీ ఆకుల రాజమణి, వెంకగౌడ్, ఎంపీపీ మోహిద్ ఎంపీటీసీలు పుష్పాల స్వప్న, జంగిలి సరిత, సర్పంచ్‌లు చెప్పాల అనురాధ, అడిదెల మహేందర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్

కుంటాల : కౌంటర్ల వద్ద దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది

భైంసా : దరఖాస్తు ఫారాలను అందిస్తున్న సిబ్బంది

ఖానాపూర్‌టౌన్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

సెల్‌ఫోన్లను బాధితులకు అందిస్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 28 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగిలించిన 40 సెల్‌ఫోన్లను బాధితులకు ఎస్పీ సీహెచ్ ప్రవీణ్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న, చోరీకి గురైనా ప్రజలు అధైర్యపడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ టెక్నాలజీను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 397 సెల్‌ఫోన్లను బాధితులకు అందించామన్నారు. ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు ఎస్పీ వీరన్న, డీఎస్పీ గంగారెడ్డి, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులున్నారు.

తానూర్‌లో..

తానూర్, డిసెంబర్ 18 : గతంలో మొబైల్‌ఫోన్లు పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులకు సీఈఐర్ ద్వారా ట్రేస్ చేసి వాటిని బాధితులకు గురువారం ఎస్ఐ లోకం సందీప్ మొబైల్‌ఫోన్లను అందజేశారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓలాలో పోలీసుల కార్డన్ సెర్చ్

మాట్లాడుతున్న భైంసా రూరల్ సీఐ నైలు

కుంటాల, డిసెంబర్ 28 : మండలంలోని ఓలా గ్రామంలో భైంసా రూరల్‌సీఐ ఎం నైలు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాదారులు ఆఫర్లను సద్వినియోగం చేసుకొని పెండింగ్ చలాన్లను చెల్లించాలని సూచించారు. సరైన పత్రాలు లేని 113 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు, రెండు టాటా మ్యాజిక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను ఆశ్రయించాలని సూచించారు. సర్పంచ్ ఖనీష్‌ఫాతిమ–పాషా, వీడీసీ చైర్మన్ నాలం మహేందర్, ఎస్ఐలు హన్మండ్లు, షరీఫ్, ప్రశాంత్ ఉన్నారు.

ఐఎంఏ అధ్యక్షుడికి జాతీయ స్థాయి అవార్డు

అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 28 : తిరువనంతపురంలో జరిగిన 98వ నేషనల్ ఐఎంఏ కాన్ఫరెన్స్‌లో ఐఎంఏ ప్రెసిడెంట్ రామకృష్ణకు ప్రతిష్టాత్మకమైన నేషనల్ ప్రెసి డెంట్ అప్రిసియేషన్ అవార్డును గురువారం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయ్, జాతీయ అధ్యక్షుడు శరత్ కుమార్ స్వీకరిం చారు. జాతీయ అవార్డు అందుకు న్న రామకృష్ణను ఐఎంఏ వైద్యులు అప్పాల చక్రధరి, దామెర రాములు, వైద్య బృందం అభినందించారు.

గురుకుల విద్యార్థి అదృశ్యం

విద్యార్థి భయ్యసాహెబ్

ముధోల్, డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో తానూర్ మండలం వడ్ గావ్ గ్రామానికి చెందిన భయ్యసాహెబ్ విద్యార్థి ఇంటర్ ఫైసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 26న ఉదయం కళాశాల నుంచి అదృశ్యమైనట్లు ప్రిన్సిపాల్ అమృతయ్య తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎకేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సాయి కృష్ణ పేర్కొన్నారు.

ఉత్సవాలకు హాజరుకండి

కుంటాల, డిసెంబర్ 28 : మండలంలోని ఓలాలో జనవరి 3 నుంచి 5వరకు జరిగే వీరాంజనేయ, శివ, గణేశ్, పార్వతి, నంది సహిత, శ్రీ ఇప్పల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే రామ్‌రావుపాటిల్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. వీడీసీ చైర్మన్ నాలం మహేందర్, నర్సింహులు, శరత్‌గౌడ్ ఉన్నారు.

3న నీటి విడుదల

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 28 : వచ్చే నెల జనవరి 3న సదర్మాట్ ఆయకట్టు కాలువ నీటిని విడుదల చేస్తున్నట్లు మిషన్ కాకతీయ ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు పేర్కొన్నారు. రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రాలలో యాసంగి పంటలకు సంసిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ ఆయకట్టు రైతులకు సుమారు 13 వేల ఎకరాల పంటకు సాగు నీరు అందిస్తున్నట్లు అధికార యంత్రాంగం ప్రకటించింది.

సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 28 : 2023–24 విద్యాసంవత్సరానికి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిచనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఐదు అంశాల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తామని, జనవరి 18,19వ తేదీల్లో ప్రాజెక్టులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తీసుకుంటామని తెలిపారు. సైన్స్ ఫెయిర్‌కు ప్రతీ పాఠశాల నుంచి ఒక థీమ్ చొప్పున ఐదు మాత్రమే తీసుకురావాలన్నారు.

రాములోరి అక్షింతలతో శోభాయాత్ర

కుభీర్, డిసెంబర్ 28 : కుభీర్‌లో గురువారం అయోధ్య రాములోరి అక్షింతలను శ్రీవిఠలేశ్వర ఆలయం నుంచి పల్లకీలో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్థానిక సర్పంచ్ పానాజీ మీరా, ఆలయ చైర్మన్ నారా పర్శురాం, ఆలయ పూజార్లు ప్రమోద్, సాయి మహారాజ్‌లు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, బొప్ప నాగలింగం, యాదవ సంఘం అధ్యక్షుడు దత్తాత్రి, ఏశాల దత్తాత్రి, బొయిడి అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్,డిసెంబర్ 28 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అంక్షితలను మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం నుంచి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తి గీతాలు, భజన సంకీర్తల నడుమ తలంబ్రాలను ఆలయానికి తీసుకొచ్చారు. గురువారం హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఖండ ఉపాధ్యక్షుడు సిర్ప సంతోష్ మండలానికి ఈ అంక్షితలను తీసుకొచ్చారు.

శోభాయాత్రలో పాల్గొనండి

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 28 : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు వారు పూజించిన అక్షింతలు గురువారం ఖానాపూర్ పట్టణానికి చేరుకున్నాయి. శుక్రవారం పట్టణంలోని పలు వీధుల గుండా శోభాయాత్ర జరుగుతుందని ఆర్ఎస్ఎస్, హిందూఉత్సవ సమితి నాయకులు పడాల ప్రభాకర్, తుమ్మనపెల్లి సంకేత్ వర్ధన్, మంత్ర రాజ్యం సురేశ్, శెట్టి శ్యామ్మోహన్, కాశవేణి ప్రణయ్ ఒక ప్రకటనలో తెలిపారు.

దస్తురాబాద్ : రాములోరి అక్షింతలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 28 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను క్యాంపు కార్యాలయంలో ఎగుర వేశారు. నాయకులు రమణారెడ్డి, ఉమ్రాన్ ఉల్లా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నిర్మల్ నుంచి నాగ్‌పూర్‌కు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

జెండా ఎగురవేస్తున్న శ్రీహరిరావు →

బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న ఏఐసీసీ నేత

బాసర, డిసెంబర్ 28 : బాసర సరస్వతీ అమ్మవారిని గురువారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాసన్ కృష్ణన్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారిని అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారిని సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి

భైంసాటౌన్, డిసెంబరు 28 : భైంసాకు చెందిన గాయక్‌వాడ్ ఉత్తం(56) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివారులోని రాశికాటన్ ఫ్యాక్టరీలో గాయక్‌వాడ్ ఉత్తం మధ్యాహ్నం లారీ నుంచి పత్తి ఘటాన్లు దించుతుండగా ఒక్కసారిగా లారీ నుంచి కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. ఉత్తం కుమారుడు అక్షయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సోన్, డిసెంబర్ 28 : సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహించే సెట్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన విద్యా సంస్థల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. బోనఫైడ్‌తో ఆన్‌లైన్‌లో వచ్చే నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 11న ప్రతిభ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

సోన్, డిసెంబర్ 28 : జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు సోన్ మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఆరాధన తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వరుణ్ అభ్యాస గురుకులంలో చదువుతున్న విగ్నేశ్ హర్యానాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

సోన్, డిసెంబర్ 28 : సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలోని గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఐదు చేతుల అమ్మవారు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో విగ్రహాల ఊరేగింపు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న రూరల్ సీఐ శ్రీనివాస్

నర్సాపూర్(జీ), డిసెంబర్ 28 : మండల కేంద్రం అటవీ ప్రాంతంలో గల శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జుని ఆలయంలో ఈ నెల 31 ఆదివారం జరిగే దేవుని చెరువు జాతర ఏర్పాట్లు, పార్కింగ్ వ్యవస్థను నిర్మల్ రూరల్ సీఐ బీ శ్రీనివాస్ గురువారం సాయంత్రం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వద్దకు పిల్లలు వెళ్లకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యకు పాదయాత్ర

దిలావర్‌పూర్ డిసెంబర్ 28 : పాదరక్షలు ధరించకుండా అయోధ్యకు కాలినడకన వెళ్తున్న కుభీర్‌కు చెందిన జాదవ్ మాధవ్ రావును గురువారం న్యూ లోలం యువకులు సన్మానించారు. మాజీ ఉపాధ్యక్షుడు మంద మల్లేశ్, ఉదయ్‌గౌడ్ పాల్గొన్నారు.

యువకుడిని సన్మానిస్తున్న యువకులు

పనిభారాన్ని తగ్గించాలి

నిర్మల్ టౌన్, డిసెంబర్ 28 : ఆశ కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం పనిభారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్ కోరారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో ఆశ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు గంగామణి, కిషన్‌కుమార్, సుజాత, భాగ్యలక్ష్మి, ఇందిరమాల, సరిత, జ్యోతి, కవిత, సులోచన, మంజుల పాల్గొన్నారు.

పోషకుల సమావేశం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 28: నిర్మల్‌లోని బుధవార్‌పేట్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విభాగ్ కార్యదర్శి కట్ట నాగచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నరేశ్, పోషకులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న తూం రాజేశ్వర్, నాయకులు

కుభీర్, డిసెంబర్ 28 : కాంగ్రెస్ సర్కారు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూం రాజేశ్వర్ పేర్కొన్నారు. గురువారం కుప్టి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దత్తుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు దత్తహరి పటేల్, నాయ కులు దేశెట్టి సాయన్న, మెంచు రాములు, బండి సుభాష్, బాపురావు పటేల్, గో